"ఇప్పుడే అందిన వార్త! 'యమ' ఉల్క ఆస్టిరాయిడ్ గతిని తప్పించడానికి ప్రయోగించిన రాకెట్ విఫల మైందని నాసా ప్రకటించింది. భూమిని తాకబోతున్న 'యమ' ఉల్కను ఎక్స్పరిమెంటల్‌గా కొన్ని న్యూట్రాన్స్ బాంబులను తీసికొని రెండు రాకెట్లు బయలు దేరిన సంగతి శ్రోతలకు గుర్తుండే ఉంటుంది." టీ.వీలో వార్తలు చదువుతూన్నది అశాంతి స్వరూప్.

"ఓ డ్యామ్... డ్యామ్!' ఎదురుగా ఉన్న గ్లాసును విసిరికొట్టాడు. అది రాతి గోడకు తగిలి పడిపోయింది.

# విలయం

**-వియోగి**

"ఓమనూ! ఏంటాపని... నీకోపానికి ఇప్పటికే చాలాగ్లాసులు పగిలిపోయాయి." మందలించింది వసుంధర.

"యూసీ యూసీ వసూ- ఈ రాకెట్టు కూడా మిస్ అయింది... ఇంక యమ భూమిని ఢీకొనడం ఖాయం... అందరూ చనిపోవడం ఖాయం ఓహ్!"

మనోహర్ తలపట్టుకున్నాడు.

"మనూ! జరగనున్నది ఆపటం ఎవరితరం?" శాంతంగా అంది.

"ఓడ్యామ్! సైన్స్ ఇంతగా అభివృద్ధి చెందినా ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో కూడా మూఢవిశ్వాసాలు దేవుని నమ్ముకోవడాలు" కోపంగా అన్నాడు మనోహర్.

"చూడు మనూ! మహామేధావులైన న్యూటన్, ఐన్‌స్టీన్‌లు గూడా దేవడులేడని చెప్పలేదు. మధ్యలో మిడి మిడి జ్ఞానంగల మీ లాంటి...

"స్టాప్ నాన్సెన్స్! ఈ రోజుమనం కుజగ్రహాన్ని సస్యశ్యామలం చేసే ప్రయత్నంలో ఉన్నామంటే - అది మానవుడి కృషికాదా! దేవుడు వరమిచ్చాడా?" మొండిగా అన్నాడు.

"సరే! మీతో ఎందుకు గొడవ. ఇంతకీ భూమిని ఆ యమ ఎప్పుడు ఢీ కొంటుంది!" టాపిక్ మార్చింది.

"నా లెక్కలు కరెక్టయితే... ఓ వారం రోజుల్లో! అతివేగంగా భూమివైపు దూసుకువస్తున్న పది కిలో మీటర్ల వ్యాసంగల ఉల్కను దారిమళ్ళిద్దామని మనవాళ్ళు చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది."

"హౌ ఫూలిష్ ఇటీజ్! ఉల్క కక్ష్యలో బాంబులు పేలిస్తే ఉల్క తన కక్ష్య మార్చుకుంటుందా?" సందేహంగా అడిగింది.

"మే ఆర్ మెనాట్- కానీ ఏదో ఒకటి చెయ్యాలి చేతులు ముడుచుకుని కూర్చోలేముగా- యూసీ- ఒక రకంగా కుజగ్రహం- మీదున్న మనం అదృష్ట వంతులం..."

"ఏమదృష్టం- మన ఆహారపదార్థాలు- ఇంకో పదేళ్ళ కన్నా రావని- కంప్యూటర్ చెబుతోంది..." నిరాశగా అంది.

"ఆ! పదేళ్ళు! చాలు... చాలు... ఈలోగా ఎన్నో పరిశోధనలు చెయ్యొచ్చు. ఏదైనా సాధించవచ్చు. మార్స్ కార్ రెడీ చెయ్యి రోబో-అలాషికార్ పోదాం." మనోహర్ నిశ్చలంగా నిల్చున్న రోబోకు చెప్పాడు.

కిర్రు కిర్రు చప్పుడు చేస్తూ రోబో బయటకు వెళ్ళింది.

"అయితే మా అమ్మా నాన్న చచ్చిపోతారా?" కళ్ళల్లోంచి నీరు ఉబుకుతోంటే అడిగింది.

"అరే ఏడవకు - వారేకాదు... ఇంకా ఎంతో మంది" బాధగా చెప్పాడు.

కుజగ్రహం మీద వాతావరణం చాలా పల్చగా ఉంది. ఆక్సిజన్ సిలిండర్ పెట్టుకోకుండా బయటకు వెళ్ళడం లేదు.

కారులో తనూ- వసుంధర- రోబో కూర్చుని షికారుకు బయలుదేరారు. కుజతలం గుంటలు గుంటలుగా ఉంది. ఎన్నోవేల ఉల్కలు కుజతలాన్ని గుంటలు పడేశాయి.

ఎర్రటి కొండలు ఎక్కడ చూసినా!

జాగ్రత్తగా డ్రైవ్ చేస్తూ మనిషాకృతిఉన్న ఓ కొండ దగ్గరికి వచ్చారు.

వారు అక్కడ ల్యాండ్ అయ్యే సరికి అలాంటివి మరి కొన్ని కన్పించాయి.

అంటే... తమకంటే ముందు... కొన్నివందల సంవత్సరాల పూర్వం మనుషులు వచ్చిపోయి ఉండాలి.

కానీ మనూ ఇది నమ్మడు - ప్రకృతిలోనే అలావచ్చి ఉంటుందని వాదిస్తూ ఉంటాడు. అనుకుంది వసుంధర.

చీకటి భూమి సుందరంగా - నీలి ఆకుపచ్చ వర్ణంతో పెద్దచుక్కలా కనిపిస్తోంది.

'ఎన్నాళ్ళీ అందం? నీకు అంతం సమీపించింది' మనోహర్ గొణుక్కున్నాడు.

"మృత్యగ్రహం అవుతుంది" వసుంధర పైకి అంది.

"ఏది భూమా? నో... అలాకాదు..." అటుపైకి టార్చ్ ఫోకస్ చేస్తూ అన్నాడు.

మార్స్‌ప్రాజెక్టులో చేరేముందు ఆమెవరో తనకు తెలీదు... కానీ ఒకసారి చేరింతర్వాత... ఆమెను కూడా రెండవ లీడరుగా ఎన్నికచేసినపుడు తనకు ఆమెపైన ఆధారపడక తప్పలేదు.


ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఎంత చదువు కున్నా వసుంధర సాంప్రదాయాల కనుగుణంగా ఉంటుంది. ఆమె అందాలకు వన్నెలు దిద్దింది ఆమె అణకువ.

నో, మార్స్‌కు జర్నీ చేస్తున్నప్పుడే భూ లోకానికి మెసేజ్ పంపి శూన్యంలో పెళ్ళి చేసుకున్నారు!

భారతీయులకు అది అరుదైన మొదటి సంఘటనే. కొన్ని సంవత్సరాలు పయనించి మార్స్ మీద ధైర్యంగా - సుంక్షితంగా దిగి... టెంట్లు వేసుకుని రాళ్ళను తొలిచి కొన్ని గుహలను వారికి అనుకూలంగా చేసుకుని కాపురం పెట్టారు.

వారికి సహాయంగా కొందరు సైంటిస్టులు వచ్చారు. కానీ... ల్యాండ్ అయిన కొన్ని రోజులకు ఏదో తెలియని వ్యాధి వారిని పట్టిపీడించింది.

వసుంధర మందు కనుక్కునే లోగా వారు మర




ణించారు. ఆమె కనుక్కున్న వేక్సిన్ వేసుకున్నారు కాబట్టి తమకేం కాలేదు.

కుజగ్రహం కంపించింది. కింద‌నేల కదిలింది. ఎక్కడో రాళ్ళు దొర్లిన శబ్దం! ఆకాశంలో మిరుమిట్లుగొలిపే కాంతి - ఉల్కాపాతం - బాంబులు బద్దలు అయినట్లు శబ్దం!

ఉల్కాపాతం జరక్కుండా ఉండాలని ప్రార్థిస్తూ కారు దగ్గరికి పరుగెత్తింది వసుంధర.

రోబో - మనూ కూర్చోగానే - వెయ్యి కిలో మీటర్ల వేగంతో గాల్లోకి లేచింది కారు. ఆ కారు నేలమీద నడుస్తుంది. అత్యవసర సమయంలో హెలీకాప్టర్ లాగా పని చేస్తుంది.

ఇంధనం సమస్యకాబట్టి అతి అరుదుగా దాన్ని గాల్లో ఎగరడానికి వాడతారు. కాసేపట్లో స్పేస్ స్టేషన్ కు వచ్చారు. రాగానే ఇంకో రోబో ఓ మెసేజ్ అందించింది.

"కాంటాక్ట్ కోట!"

వెంటనే మనోహర్ కంట్రోలు రూములోకి వెళ్ళి ఎర్త్ కాంట్రాక్ట్ చేయడానికి ప్రయత్నించాడు.

భూమి అయస్కాంత క్షేత్రం బాగా డిస్టర్బ్ అవుతున్నట్లోంది. టీవిలో బొమ్మలు సరిగా రావడం లేదు.

ఎన్నో ప్రయత్నాలు చేసిన తరువాత శ్రీహరి కోట డైరెక్టర్ స్క్రీన్ మీదకు వచ్చారు.

"హలో మనూ! బ్యాడ్ మార్నింగ్ - యూకంబ్యాక్ ఇమ్మీడియట్లీ"... డైరెక్టర్ ఉవాచ.

మనోహర్‌కు చెమటలు పట్టాయి. ఇంకా పదేళ్ళున్నా తమ ప్రాజెక్టు పడుతుంది. అప్పుడే పూర్తికాదు. పరిశోధనలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయి.

"వై! ఇంకా మాకు పదేళ్ళు టైముంది." వసుంధర అడిగింది.

టి.వీ అగిపోయింది. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. ఇద్దరిలోనూ టెన్షన్!

బాస్ వెంటనే రమ్మన్నారు అంటే ఏం కాగ[illegible] అయి ఉంటుంది. యమ ఉల్కకారణమా? దెన్... హి ఈజ్ నాట్ వైజ్!

"మన క్యాబినెట్ నిశ్చయించింది పార్లమెంట్‌లో... మీ ప్రాజెక్టు పైన పెద్ద అనుమానాలు గొడవలు బయలుదేరాయి. కాంగ్రెస్‌కు అపోజిషన్ ఎదుర్కోవడం చాలా కష్టంగానే ఉంది" డైరెక్టర్ కారణం చెప్పాడు.

"బ్లడీ!" పిడికిలి బిగించాడు మనోహర్ - అంతలోనే రిలాక్స్ అయి అడిగాడు. "ఇండియా పాకిస్తాన్ వన్ డే సీరిస్ ఏమైంది. ఎనీ సెంచరీ..."

కొన్ని నిముషాల తర్వాత రిప్లై వచ్చింది.

"మనవాళ్ళు ఓడిపోయారు. టెండూల్కర్ డకౌట్!" ఉత్సాహంగా చెప్పాడు. "డోంట్‌వర్రీ. హిస్టరీలో మనవాళ్ళు ఎప్పుడు గెల్చారు కనుక" నవ్వాడు.

'ప్యాకాఫ్!" కంట్రోల్ రూము నుండి రోబోలకు మెసేజ్ పంపాడు.

కుజగనుల్లో పనిచేస్తున్న రోబోలు ఆ మెసేజ్ పట్టుకుని - తమ పనులు ఆపివేసి - కంట్రోల్ రూముకు బయలు దేరాయి.

"ఫూలిష్‌నెస్ - మనం పోయి ఏం చెయ్యాలి-

వసూ - నువ్వు వద్దంటే మనం ఇక్కడే ఉండి పోదాం" మనూ అన్నాడు ఆలోచిస్తూ.

"ఆదేంటి డైరెక్టర్ చెప్పారుగా రిటర్న్ కమ్మని - ఆయన ఆర్డర్స్ వయొలేట్ చేయలేంగా-" అంది.

"వాడి మొహం- ఇంకో వారం రోజులుపోతే... తనూ ఉండడు. పార్లమెంటూ ఉండదు. మనల్ని అడిగేదెవరు"

"ఆర్యూష్యూర్!"

"ఎస్- మనకంప్యూటర్ యమ కక్ష లెక్కవేసింది. ఇంకో ఐదు రోజుల్లో భూమిని ఢీ కొడుతుంది. బహుశా న్యూయార్క్ సిటీని కొట్టవచ్చు-"

"ఓ గాడ్- మూడో ప్రపంచ యుద్ధంలో ఇప్పటికే బాగానష్టపోయి ఉన్నారు. మళ్ళీనా?" వసుంధర అడిగింది భయంగా.

ఆమె అన్నలూ- చెల్లెలూ- తదితర బంధువులు న్యూయార్క్‌లో సెటిలైపోయారు.

"ముందు రాకెట్ కండిషన్ ఎలా ఉందో చెక్ చెయ్యాలి. నాలుగు సంవత్సరాలు ప్రయాణం - ఎలా విత్‌స్టాండ్ అవుతుందో- చెక్ చెయ్యాలి."

"నెవర్‌మైండ్- రాకెటీజ్ ఓకె! ఇంధనం లీకేజ్... మనం కనుక్కునేలోగానే చాలా పోయింది. మన రిటర్న్ జర్నీకి... అది షార్టెస్టు రూట్‌లో సరిపోవచ్చు... కాబట్టి మనం జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి" వసుంధర చెప్పింది.

మనోహర్ మొహం పాలిపోయింది.

"కుజగ్రహంలో దొరకచ్చు... కాని మనకు టైం లేదు... ఓకె... అక్కడి దాకా పోతే చాలు... అక్కడి నుండి లిఫ్టు తీసుకోవచ్చు. ఏదో ఒక స్పేస్ షటిల్ ద్వారా" ఆశాజనకంగా అన్నాడు.

"ఐ డోంట్ థింక్!"

ఆరు రోజులు ఇట్టే గడిచిపోయాయి. రాకెట్టును కుజగ్రహంలోని నిక్షేపాలతో... పరిశోధన ఫలితాల లో నింపడం సరిపోయింది.

ఐదేళ్ళుగా ఉన్న అనుబంధం హఠాత్తుగా తెగిపోయింది. మానవుడి ప్రోగ్రెస్‌కు గుర్తుగా భూప్రపంచ రాజ్యాల జెండాలు నాటారు. రకరకాల వీడియో కాసెట్లూ... ఆయిల్ పెయింట్లూ...రకరకాల పుస్తకాలూ- డిక్షనరీలూ- ఎన్‌సైక్లోపిడియాలూ- భవిష్యత్తులో నాగరికత వృద్ధిచెందడానికి పనికొచ్చే ఎన్నో పరికరాలు కొండగుహల్లో సురక్షితంగా నిక్షిప్తం చేశారు.

కంప్యూటర్ లెక్కల ప్రకారం యమ ఉల్క భూమిని ఢీ కొట్టే రోజు అది. భూమితో అన్ని సంబంధాలు తెగిపోయాయి.

అనంత విశ్వాంతరాళాన్ని శోధించడానికి ప్రయోగించిన వరాహమిహిరుడి స్పేస్ టెలిస్కోప్‌ను భూమి మీదకు ఫోకస్ చేశారు.

టెలీఛేంబరులో కూర్చుని చూడసాగారు. సముద్రాలు అల్లకల్లోలంగా ఉన్నాయి. కనీసం వందమీటర్ల ఎత్తున అలలు లేస్తున్నాయి.

టెలిస్కోపు పరిధిలోకి యమ వచ్చేసింది. కొన్ని వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నది.

భూమిలోని కల్లోలాన్ని ఊహించుకున్నాడు. అందరూ బంకర్లులోకిపోయి తలదాచుకుంటున్నారు. షూట్ ఎట్‌సైట్ పెట్టినట్లు బయట ఎవరూ కనపడ్డంలేదు.

భారతదేశంలో యజ్ఞాలు, యాగాదులు జరుగుతున్నాయి. భూమిని రక్షించడానికి, "ఫూల్స్" - నవ్వుకున్నాడు మనోహర్! న్యూయార్క్‌పోతుంది. కాని ఆ ఉల్కాపతనానికి భూమి కంపిస్తుంది. సముద్రాలు అల్లకల్లోలమవుతాయి. కొన్ని సంవత్సరాలు వాతా వరణం కలుషితమైపోతుంది.కొన్నిచోట్ల సూర్యుడు కనిపించడు. అంతా దుమ్ము ధూళి! సముద్రాల పొంగులో అన్ని పట్టణాలు నాశనమవుతాయి. నాగరికత సర్వనాశనం అవుతుంది.

"హేరామ్! యమ కొట్టింది. ఢీ కొట్టింది - లండన్ నగరాన్ని!" చెప్పింది కళ్ళు తుడుచుకుంటూ వసుంధర.

"ఇండియాకు ప్రమాదం తప్పింది- కాని- రానున్న రోజులు క్రూషియల్ - మానవ జాతి ఎలా సర్వైవ్ అవుతుందో చూడాలి-" పెదవి అదిమి పట్టి చెప్పాడు.

కంట్రోల్ రూమ్‌లోని బోర్డు ఒక్కసారి పని చేయడం ప్రారంభించాయి.

"కోట... కోట.... కోట..." టీవీలో అస్పష్టంగా డైరెక్టర్ కనిపిస్తున్నాడు.

ఇద్దరూ దగ్గరికి పరుగెత్తుకెళ్ళి కళ్ళు చెవులు అప్పగించారు.

"యమ ఉల్క యూరోప్‌ను ఢీ కొంది. సము-ద్రాలు పొంగడం ప్రారంభమయిందని వార్త! బ్రిటన్ అస్తమించింది. ఎర్త్ రియాక్షన్‌లో భూగర్భంలో దాచి ఉంచిన అణ్వాయుధాలు గతితప్పి పేలుతున్నాయి రష్యా ఔట్! ఇండియా... ఇండియా..." మెసేజ్ ఆగిపోయింది.


టెలిస్కోప్ రూమ్‌కు పరుగెత్తారు ఇద్దరూ!! టెలిస్కోప్‌ను ఇండియా వైపుకు ఫోకస్ చేశారు.

హిందూ మహాసముద్రం పొంగుతోంది. అలలు ఆకాశాన్ని అంటాయి. సముద్రమధ్యలో బడబాగ్నిపుట్టి స్పష్టంగా కనిపిస్తోంది. సప్త సముద్రాలు ఏకమైనట్లున్నాయి.

భూగోళం మొత్తం నీలివర్ణంగా మారిపోయింది. మనోహర్, వసుంధరలకు జరుగుతున్న నష్టం చూసి స్పృహ తప్పింది.

అలా ఎంతోసేపున్నారు... ముందు మనోహర్ మేలుకున్నాడు - నీలగ్రహం.... అంతా జలమయం...

వసుంధరను లేపాడు... బలహీనంగా కళ్ళు




ఎర్ర సం[illegible] 3-6-62. కాముడుపెంట, పంచాయితీ క్లయింట్స్,కోరట్ల - 505 326, కరీంనగర్ (జిల్లా)

తెరిచింది. ఎదురుగా ఉన్న ప్యానల్ బోర్డును చూసి కెవ్వున కేక వేసింది.

"ఓగాడ్! పోల్సుమారాయి-"

మనోహర్ తనచూపు కంప్యూటర్ మీద నిలిపాడు. ఇన్‌స్ట్రక్షన్స్ కీ చేశాడు కాసేపటికి రిజల్టు వచ్చింది.

దాన్ని చదువుకున్నాడు మనసులో

'యస్... భూమి తలక్రిందులయ్యింది. ధృవాలు మారాయి.... అంటార్కిటికా మీద మంచుకరిగి భూతలాన్ని ముంచేసింది. కొన్ని వందల అడుగు లోతులో భూమి జలసమాధి అయింది."

కెవ్వున కేకవేసి వసుంధర కుప్పకూలిపోయింది. రోబో కిర్రుమన్న చప్పుడుతో నడుచుకుంటూ వచ్చి ఇంజెక్షన్ ఇచ్చింది.

"వాట్ హేపెండ్ మాస్టర్!" రోబో అడిగింది.

"రోబో! మన భూమి... ప్రళయం..."

"ప్రళయం?" రోబోకు అర్థం కాలేదు.

ప్రళయం అన్నది రోబోకి ఫీడ్ కాలేదు. ఇప్పటి దాకా... అవసరం రాలేదు.

"ఇందాక చూశావుగా స్క్రీన్ మీద... అదీ... సముద్రాలు పొంగి... భూతలం మునిగిపోవడం... సృష్టిని తుడిచివేయడం... ప్రళయం!" చెప్పాడు మనోహర్.

"విలయం-" చెప్పింది వసుంధర.

"ఆ ఈశ్వరుడు తనలో సృష్టినిలయం చేసుకున్నాడు. మా అమ్మా, నాన్నా, అక్కా, తమ్ముడూ- ఓహ్... అంతా లయమై పోయారు."

"మనం అక్కడ ఉంటే... మనంకూడ... అదృష్ట వంతులం"-

"ఏం అదృష్టం మనూ! విశాల విశ్వంలో కేవలం రెండే రెండు జీవాలు మన గలగడం అదృష్టమా- పూర్తిగా ఒంటరివాళ్ళం అయిపోయాం... ఇప్పుడేం చెయ్యాలి-" వసుంధర ఏడుస్తూ అడిగింది.

"మనం భూమికి తిరుగుప్రయాణం సాగిస్తున్నాం."

"ఓగాడ్... ప్లీజ్... నేను భరించలేను. ఇక్కడే మరణిద్దాం. ఈ అంగారక గ్రహాన్ని సస్యశ్యామలం చేసుకుని ఇక్కడే బతికేద్దాం"... వసుంధర అడిగింది.

"నో... ముందు జననీ... జన్మభూమి... ఇప్పుడు మృత గ్రహం అయింది. దాన్ని తిరిగి బ్రతికించాలి. ఐ మీన్ భూగ్రహాన్ని జీవంతో కళకళ లాడింప చేయాలి."

"కాని... కాని" ఈ అంగారక తల్పంపై మన పరిశోధనలు, "మనం ప్రారంభించిన సృష్టి... మధ్యలో ఆగిపోతుంది."

"ఆగదు... రోబో... కమాన్ మైబోయ్! యూ విల్ బి ది ఇన్‌చార్జి ఆఫ్ దిస్ మార్స్! ఇక్కడ ఉన్న రోబోలు నీకంట్రోలులో పనిచేస్తాయి. మేం మళ్ళీ తిరిగి వచ్చే దాకా మేం టేకప్ చేసిన ప్రాజెక్టులు జరిగేటట్టు చూడు..." మనోహర్ ప్రేమగా రోబోనెత్తిమీద కొడుతూ చెప్పాడు.

"యస్ మాస్టర్!" గ్రీన్ లైట్ వెలిగిస్తూ చెప్పింది రోబో. ఆ మరునాడు రిటర్న్ జర్నీ ప్రారంభమైంది.

రాజీవ్ రాకెట్ అగ్నిజ్వాలల మధ్య పైకి లేచింది. రోబోను స్క్రీన్‌లో చూస్తూ కళ్ళు తుడుచుకున్నారు.

ఎర్రటి అంగారక గ్రహం వెక్కిరిస్తున్నట్లుంది. ముందు మీ ఇల్లు చక్కబెట్టుకొని మా ఇల్లు చక్కబెట్టండని వెక్కిరిస్తున్నట్లుంది.

మనుషాకృతి కొండలు వీడ్కోలిచ్చాయి.

అనంతవిశ్వంలో కొన్ని సంవత్సరాల ప్రయాణం. మనోహర్... వసుంధరలు కొన్ని ఇంజెక్షన్లు తీసుకుని స్లీపింగ్ బ్యాగ్‌లోకి దూరారు.

మళ్ళీ కంప్యూటర్ మెసేజ్ ఇచ్చేదాకా మెలుకువ రాదు. జీవ రసాయన చర్యలు స్థంభిస్తాయి. హఠయోగుల్లాగున్నారు వాళ్ళిద్దరు.

రాకెట్ దూసుకుపోతోంది. ఇద్దరు జీవన్ మృతులను తీసుకుపోతోంది.

మనోహర్‌కు మెలకువ వచ్చింది ముందు. మెల్లగా వసుంధర కూడా లేచింది.

స్లీపింగ్ బ్యాగుల్లోంచి బయటకొచ్చారు. బాగా నీరసంగా ఉంది. ఎక్కడి ఎముకలు అక్కడ పట్టేసినట్లున్నాయి. మళ్ళీ ఇంజెక్షన్లు తీసుకున్నారు. మితంగా వ్యాయామం చేశారు.

కాసేపటికి పూర్వంలాగా ఉత్సాహంగా ఉల్లాసంగా శరీరం మామూలైంది.

"మనూ... అదిగో... మన భూగోళం... వచ్చేశాం... వచ్చేస్తున్నాం... కొన్ని గంటల్లో..." వసుంధర అరిచింది.

రెడ్‌లైట్స్ వెలిగాయి - అలారం మోగసాగింది.

మనోహర్ కంప్యూటర్ దగ్గరికి వచ్చేశాడు.

"ఫ్యూయల్ ఔట్!" మొహం పాలిపోయింది.

వసుంధర ఏడ్చేసింది.

"ఇప్పుడేం చేయాలి..." కంప్యూటర్‌లోకి ఎమర్జెన్సీ కమాండ్‌ని నొక్కాడు.


"ఎమర్జెన్సీ రాకెట్!" రిప్లై వచ్చింది.

వసుంధర, మనోహర్‌లు ఆనందం పట్టలేక పోయారు.

అటువంటి మినీ రాకెట్ ఉందన్న సంగతి దాదాపు మరిచిపోయారు.

కంప్యూటర్‌లో ఏం చేయాల్సింది ఇన్‌స్ట్రక్షన్స్ కనిపించాయి. తొందర తొందరగా పరుగెత్తుకుంటూ రాకెట్ చివరకొచ్చారు. ఒక డోర్ ఓపెన్ చేశారు - పొడుగాటి చిన్న రాకెట్ ఉంది.

దాన్లో ఎక్కారు. స్విచెస్ ఆపరేట్ చేశారు. అంతే! పెద్దశబ్దంతో... ముందున్న తలుపు తెరచుకుని రాకెట్ బయటకు వచ్చింది.




వి.బావాజీ, కార్టూనిస్ట్, కురబాలకోట, - 517 350, చిత్తూరు (జిల్లా)

క్రమంగా మాస్టర్ రాకెట్ నుండి బేబీ రాకెట్ దూరం అవ్వసాగింది. రాకెట్‌కు దూరంగా పగిలి పోయిన స్కైలాబ్‌లు - పనిచెయ్యని - జియోస్టేషనరీ ప్లానెట్లు కనిపిస్తున్నాయి టెలిస్కోప్ స్క్రీన్ మీద.

రాకెట్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. ఒక్కసారిగా లోపల వేడెక్కిపోయింది. కొలిమిలో కాల్చి నట్లు వేడి...క్రమంగా జలం దగ్గరవుతున్నది.

"ఎక్కడ ల్యాండ్ కావాలి?" వసుంధర అడిగింది.

"రెండు మూడు ట్రిప్‌లు కొడితే మనకు ఐడియా రావొచ్చు."

రాకెట్ భూమిచుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. పవర్ ఫుల్ బైనాక్యులర్‌తో అనువైన ప్రదేశం కోసం చూస్తున్నాడు. వసుంధర మెసేజ్ పంపిస్తోంది. ఎవరైనా క్యాచ్ చేసి రిప్లై ఇస్తారేమోనని.

కాని నిరాశే ఎదురైంది.

"అరే! క్యాహోగయా... కనీసం బంకర్లలోనన్నా ఉండాలి... ఎవరూ పలకడం లేదు..." వసుంధర విసుక్కుంది.

"బంకర్లు న్యూక్లియర్ వార్ కోసం నిర్దేశించి చేశారు. ఈ విలయం తట్టుకోలేక పోయుంటాయి."

"అరే ఇక్కడ ఆల్ప్స్ పర్వతాలుండాలి... కనపడ్డం లేదు."

"మేడం... మన మ్యాపులన్నీ తప్పు... భూమి తిరగబడిందన్న సంగతి మరచిపోకూడదు. దక్షిణ ధృవం... ఉత్తర ధృవంగా మారింది" గుర్తు చేశాడు.

"జోడియాక్ కూడా మారింది."

"పందెం... నీళ్ళలో గీతలాగా కనిపిస్తోందే.. అది హిమాలయ పర్వతం... అనుకుంటాను."

"నో... కొన్నివేల అడుగుల ఎత్తుఉండే పర్వతం... నీళ్ళలోనా..."

"యస్... రెండే సమాధానాలు- ఒకటి పర్వతమైనా భూమిలోకి కృంగిపోయుండాలి... లేదా సముద్రమైనా పైకి వచ్చి ఉండాలి. ...టోపోగ్రఫీ మారిపోయింది...." మనోహర్ చెప్పాడు.

రాకెట్ ఒక్కసారిగా ఊగసాగింది.

"ఇంజెన్‌ప్రాబ్లెం... ఎమర్జెన్సీ... ఔట్-!"రెడ్ లైట్లతో కంప్యూటర్ హెచ్చరించింది.

వసుంధర... మనోహర్‌ల మొహాల్లో కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు.

సైడ్‌డోర్స్ ఓపెన్ అయి ప్యారాషూట్లు ముందుకొచ్చాయి. గబుక్కున వాటిని కట్టుకున్నారు.

ఎమర్జెన్సీ డోర్ ఓపెన్ అయింది.

ఎవరో బలవంతంగా వారిని బయటకు నెట్టినట్లు ఆకాశంలోకి విసిరి వేయబడ్డారు. ఆలోచించుకునే అవకాశం లేదు. ఇద్దరూ గాల్లో తేలుతున్నారు. ప్యారాషూట్ క్రమంగా తెరచుకుంది. నీళ్ళలోకి దిగుతున్నారు.

బ్రహ్మాండం బద్దలైనట్లు రాకెట్ పేలిపోయింది. కళ్ళు మిరుమిట్లు గొలిపేకాంతితో.

వసుంధర ఒళ్ళు జలదరించింది.

మనోహర్ క్రిందకు చూశాడు. నీళ్ళలో తిమింగలం లాగా చార కనపడుతుంది.

అన్ని కోట్ల కిలోమీటర్ల దూరంనుండి వచ్చి చివరకిలాంటి చావు చావాల్సి వస్తోంది. దానిమీద పడకుండా కొంచెం కొంచెంపైకి డ్రైవ్ చేశాడు.

"వసూ... పక్కకి డ్రైవ్ చెయ్యి..." ఆ హోరులో ఆమెకేమీ అర్ధమైనట్లులేదు.

మనోహర్ నీళ్ళల్లో పడ్డాడు.

వసుంధర ఆ నల్లటి ఆకారం మీద వాలింది. మనోహర్‌నీళ్ళల్లో ఈదుతూ ఆమెకు దగ్గరగా వచ్చాడు.

"మనూ... నేలను తాకాం..." సంతోషంగా అరిచింది.

"నీ మొహం తిమింగలం ఉండచ్చు." కాలితో కొడుతూ అన్నాడు టక్ టక్ మని శబ్దం వచ్చింది.

"నో... మెరైన్... సబ్‌మెరైన్..." వసుంధర సంతోషంగా అరిచింది.

కాసేపట్లో మనోహర్ దాని తలుపు దగ్గరికి చేరుకోగలిగాడు. దాన్ని తీయడానికి చాలా సేపు ప్రయత్నించి విసిగిపోయి... లేజర్‌గన్ తీసి కొంత మేరకు తలుపును కోసేశాడు.

బలంగా ఆమూతను తీశాడు.

ఆశ్చర్యం!

లోపల్నించి లైట్ బయటకు వచ్చింది.

దానిమీద పడుకుని లోపలికి తొంగిచూశాడు.

మనుషులు!

"వసూ! మనుషులు-" ఆనందంగా ఇద్దరూ నృత్యం చేయసాగారు.

"గుడ్ మాణింగ్-- మనోహర్!" అన్నమాటలు వినిపించాయి.

విభ్రమంతో వెనుతిరిగి చూశాడు.

కోట డైరెక్టర్ వ్యాస్!

ఆవెంట భారత ప్రధాని...ప్రెసిడెంట్...క్యాబినెట్ మినిష్టర్లు బయటకు వస్తున్నారు.

"వెల్‌డన్ మైబాయ్! ఈ జల ప్రళయంతో సృష్టి ఆగిపోయిందని భయపడ్డాను. కానీ ఈ డైరెక్టర్ వ్యాస్



ఫస్టు

పోలీసు:- అర్ధరాత్రి ఏం చేస్తున్నావు ఇక్కడ?

ఆయన:- జనవరి ఫస్టు ఎలావస్తుందో చూద్దామని.



పళ్ళు

"గుళ్ళో ఏమిచేస్తున్నావు?"

"పళ్ళు రాల్తాయేమో చూద్దామని."

మాదిరాజు పల్లంరాజు, వనంపల్లి

సమయానికి న్యూక్లియర్ సబ్ మెరైన్‌లో చేర్చి మా అందర్నీ రక్షించారు." ప్రధాని చెప్పారు.

"కానీ... మరి... మేం వచ్చేదాకా బయటకు రాలేదేం?" వసుంధర అడిగింది.

"....యస్... విలయం తగ్గిన తర్వాత బయట పడదామని చాలారోజులుగా ప్రయత్నిస్తున్నాం... కానీ... మెకానికల్ ట్రబుల్, సబ్‌మెరైన్ బద్దలు కొడదామని డ్రాస్టిక్ స్టెప్ తీసుకోలేక పోయాం. అది మీరు తీసుకున్నారు." డైరెక్టర్ వ్యాస్ చెప్పారు.

"డైరెక్టర్... ఇప్పుడేం చెయ్యాలి... ఎటు చూసినా... నిళ్ళే ఉన్నాయి..." ప్రధాని అడిగారు.

"ముందు ప్రాణాలతో బయటపడ్డాం... బొందిలో ప్రాణం ఉన్నంత కాలం పోరాడవచ్చు..." రాష్ట్రపతి చెప్పారు.

"యస్! ఇక మీదట చేయాల్సింది చాలా ఉంది..." డైరెక్టర్ వ్యాస్ చెప్పాడు.

"వసూ! మళ్ళీ సృష్టి ప్రారంభిద్దాం..."

"మనూ ఈ భూమిని తిరిగి సజీవం చేద్దాం...!"

సూర్యుడు పటమట ఉదయిస్తున్నాడు...!